# ఆ తోటలో...

-భమిడిపాటి సోమయాజి

విమానంలో స్వదేశానికి వస్తున్న వేణు "ఆ తోటలో నొకటి ఆరాధనాలయము" అనే పాటని కూనిరాగం తీస్తున్నాడు.

మీరు హమ్ చేస్తున్న పాట బాగుంది.

"అవునండీ. ఈ పాటంటే నాకు చాలా ఇష్టం. మా చిన్నతనంలో వసుధగారని ఒకావిడ చక్కగా పాడు తుండేవారు ఈ పాటని."

"రావు బాలసరస్వతి రికార్డ్ ఉంది కదా! వసుధ పేరు చెపుతున్నారేమిటి?" అన్నాడతను.

"చిన్నతనంలో వసుధ పాడుతుంటే మైమరచి వినే వాళ్లం. అంచేత ఇప్పటికీ ఆ పాట తలచుకుంటే ఆమే జ్ఞాపకం వస్తారు నాకు" అన్నాడు వేణు.

"ఎనీ వే మీది చాలా మంచి అభిరుచి"

❖ ❖ ❖

"అదిగో కాలింగ్ బెల్ మోగుతోంది. తలుపు తియ్యవే పింకీ!" అని అరిచింది అరవింద.

ఇంట్లోకి వచ్చిన వేణు, "ఏమ్మా! మా ఆనంద్ ఇంట్లో లేడా" అన్నాడు.

"ఉన్నారన్నయ్యగారూ! ఇప్పుడే స్నానానికి వెళ్ళారు. ఈలోపు మీరు వస్తే ఈ పాట ప్లే చెయ్యమన్నార"ంటూ ఆడియో ఆన్ చేసింది.

ఇంతలో స్నానం చేసొచ్చిన ఆనంద్, "ఏరా! వేణు గానలోలా! 'ఆ తోటలోనొకటి' రికార్డ్ సంపాదించాను నీకీ పాట చాలా ఇష్టం కదా!"

"అవున్రా నీకు చాలా చాలా థేంక్స్‌రా. అబ్బ! ఎన్నాళ్ళయిందిరా ఈ పాట విని" అన్నాడు వేణు.

"అవున్రా, నాకు అన్ని విషయాలు జ్ఞాపకం ఉన్నాయి. మీ పక్క వాటాలో ఉండే వసుధ ఈ పాటే పాడేవారని స్కూల్లో మాతో చెప్పేవాడవు నువ్వు. ఆవిడ గొంతులోని మాధుర్యాన్ని తెగ వర్ణించేవాడవు నువ్వు."

"ఈ పాటలోని సాహిత్యం చాలా గొప్పదిరా. ఈ పాటలో చివర్న "పేరేమిటని వాని ప్రశ్నించినానే, మాయాదేవి సుతునని మధురమూర్తి పల్కె సిద్ధార్థుడే నాకు సిద్ధించినాడే! అని ఎన్నో రోజుల్నుంచి, ఎదురు చూసిన దైవమే తనకు దొరికినట్లు తెలిపే మాటలు అమృతంలా మైమరపిస్తాయ్!" అన్నాడు వేణు.

"చూశావా! అరవిందా! వేణు ఈ పాట విని ఎలా మురిసి పోతున్నాడో! అందుకే వీడ్ని "వేణూ! గానలోలా!" అని, ఆటపట్టించేవాళ్ళం హైస్కూల్లో.

"సంగీత సాహిత్యాలందు ప్రీతి కలగడానికి పూర్వ

---

## వీధిపద్మాలు

పంకజమును వీక్షించగానే
పంకం నా మనోనేత్రం ముందు
దృశ్యమానమవుతుంది
అంత సుందరమైన, పరిమళభరితమైన
ఆ అంబుజమును కనిపెంచింది
ఆ నీటి అడుగున నిలిచిన బురదనే
ఆ బురదకు ఎన్ని సుగుణాలు
చూపరులకు తాను ఏ ప్రత్యేకత లేని
వట్టి బురదగా కనిపించినా
నాసికతో ఆఘ్రాణించినప్పుడు
పరిమళాలేవీ అందించకపోయినా
ఆకర్షణీయమైన వర్ణమేదీ / తనకు లేకపోయినా
తన కడుపున పుట్టిన తామరపువ్వుకు
ఎన్నెన్నో సుగుణాలను అందిస్తుంది
రమ్యమైన రంగులతో / మనోహరమైన రేకులతో
అలరారే ఆ లతాంతము
రమాదేవికి శాశ్వత నివాస స్థానమయింది.
గొప్పింటి వారి పూలకుండీలలో చేరి
తన వర్ణ సౌందర్యాన్ని విరజిమ్ముతుంది.
ప్రాణులకు ఆస్వాదయోగ్యమైన
మకరందాన్ని తన కుక్షిలోనే
అతిభద్రంగా పదిలపరచుకొని
ఆశ్రితులకు అందిస్తుంది
ఇన్ని సుగుణాలు గల అంబుజమంటే
అంతులేని ఆకర్షణ, అభిమానం అందరికీ
అంతటి మహత్తర పుష్పాన్ని అందించిన
పంకమును గుర్తించాలి గౌరవించాలి
అందమైన మన వీధులు పద్మాలైతే
అలాంటి వీధులను సిద్ధపరచిన
పాకీపనివాళ్లు మట్టి మనుషుల వలె కనిపించినా
వాళ్లను మనస్ఫూర్తిగా ప్రతి సంవత్సరాదిలో
మనం మనసారా సన్మానించాలి.

-రేగులపాటి కిషన్‌రావు

జన్మ సుకృతం ఉండాలి" అంది అరవింద.

"అరే! నీ వీనులకి విందైంది కదానని, అసలు విందుకి అన్యాయం చెయ్యకు. నీ ఇష్టం! ఎప్పుడంటే అప్పుడు భోజనం చేసేద్దాం!" అన్నాడు ఆనంద్.

"ఈ సీడీ అమెరికా పట్టుకెళ్తాను" అన్నాడు వేణు.

"ఓ ఏడాదిలో ఇండియా వచ్చేస్తావు కదరా! అప్పుడిస్తాన్లే" అన్నాడు ఆనంద్ వేణుని ఉడికించడానికి.

"ఆయనతో మీకెందుకు, ఈ సీడీ తీసుకెళ్ళండి. ఈ పాట విన్నప్పుడల్లా మేం కూడా జ్ఞాపకం వస్తాం మీకు" అంది అరవింద.

❖ ❖ ❖

అమెరికా వెళ్ళిన తర్వాత, రోజూ పాట వింటూ మైమరచిపోయేవాడు. వసుధ గానమాధుర్యం గురించి తన శ్రీమతికి చెప్పాడు.

"మనం ఇండియా వెళ్ళిన వెంటనే ఆవిడ్ని ఓసారి చూడాలి" అంది అతని శ్రీమతి.

"ఆవిడ్ని చూసి చాలా కాలమైంది. ఇప్పుడెక్కడుందో? ఆమె అడ్రస్ సంపాదించమని నా ఫ్రెండ్స్‌కు చెప్తాన్లే."

❖ ❖ ❖

ఇండియా తిరిగొచ్చాక ఆఫీసు పనిమీద బెంగళూరు వెళ్లిన వేణుకి, "వేణుగాన లోలునిగన వేయి కనులు చాలవుగా!" అంటూ వెనుకనుంచి ఎవరి గొంతో వినిపించింది.

వెనక్కి తిరిగి చూసిన వేణుకి, తన మిత్రుడు మధు కనిపించాడు. ఇతను కూడా వేణుకి హైస్కూల్లో క్లాస్‌మేట్.

"మధూ! నీ గొంతు చాలా మధురంగా ఉందిరా" అన్నాడు వేణు నవ్వుతూ.

నా గొంతు ఎప్పుడూ బాగానే ఉంటుంది. కాకపోతే వసుధ సుధాంబుధిలో మునిగిపోవడం వలన, నా గొంతు నీకు నచ్చేది కాదు" అన్నాడు మధు.

"నీకు ఆ వసుధగారు ఇంకా జ్ఞాపకం ఉన్నార్రా?"

"ఎలా మరచిపోతాన్రా! రోజూ నువ్వు ఆవిడ పాడే పాట గురించి చెప్పేవాడివి. రోజూ అది మాకొక ఎక్స్‌ట్రా పీరియెడ్ కదూ!"

"అవున్రా! ఆ పాట మొన్న ఆనంద్ నాకు హైదరాబాద్ వెళ్ళినప్పుడు వినిపించాడు. ఓ సీడీ కూడా ఇచ్చాడు. అప్పట్నుంచీ ఆవిడ గురించి తెలుసుకున్న మా శ్రీమతి ఒక్కసారి వసుధను చూడాలనుకుంటోంది" అన్నాడు వేణు.

"ఓరి వెర్రితండ్రీ, ఆవిడ ఇక్కడే ఉంది. మా వీధిలోనే చిన్న ఇల్లు అద్దెకు తీసుకుంది."

"అయితే ఆవిడ్ని ఓసారి చూడాల్రా... ఇప్పుడే వెళదాం"

"ఏం చూస్తావురా! ఆవిడకి పెళ్ళి చాలా ఆలస్యంగా అయిందట. తర్వాత ఆవిడ భర్త పోయారట! ఉన్నన్నాళ్ళూ చెడు అలవాట్లతో కాల్చుకుతిన్నాడట. ఒక కొడుకూ, కూతురు. కూతురుకి పెళ్ళి చెయ్యాల్ట. డబ్బు లేక ఇబ్బంది పడుతోందట!"

"అయ్యో పాపం! అయినా నీకిన్ని వివరాలు ఎలా తెలుసురా?" అడిగాడు వేణు.

"ఆవిడ కూతురూ, మా చెల్లాయి ఫ్రెండ్స్‌లే!" బదులిచ్చాడు మధు.

"ఏమిటో! దేవుడికి దయలేదురా. బుద్ధుడే సిద్ధించాడని నిత్యం పాడుకుంటూ పరవశించే స్త్రీకి బుద్ధిలేని భర్తను ఇవ్వడమేమిటి? ఎప్పుడూ హుషారుగా తన గాన మాధుర్యం పదిమందికి పంచే వసుధను ఈ స్థితిలో ఇక చూడలేన్రా!"

"సారీ రా! చాలా కాలం తర్వాత కనిపించిన నిన్ను బాధపెట్టే వార్త చెప్పాను. ఒరే ఇంత కాలానికి కలిశాం. మా ఇంటికి భోజనానికి రారా!" అంటూ వేణుని ఆహ్వానించాడు మధు.

"ఇప్పుడు వీలుకాదు. నెక్స్ట్ ట్రిప్‌లో తప్పకుండా వస్తాను" అన్నాడు వేణు.

❖ ❖ ❖

బెంగళూరు నుంచి తిరిగి వచ్చిన తర్వాత ఒకసారి వేణు తన శ్రీమతితో, ఆనంద్ ఇంటికి డిన్నర్‌కు వెళ్ళాడు. భోజనాలయిన తరువాత "అరవిందా, 'ఆ తోటలో..' పాట ప్లే చెయ్యి" అన్నాడు" ఆనంద్.

"అబ్బ! ఆ పాట వద్దులేరా" అన్నాడు వేణు.

"అదేమిట్రా!" ఆశ్చర్యపోయాడు ఆనంద్.

"ఎంత తీపైనా మళ్ళీ మళ్ళీ తింటే మొహం మొత్తుతుందిరా" అన్నాడు వేణు.

"వదినగారూ! ఆ పాటలో 'సిద్ధార్థుడే నాకు సిద్ధించినాడు' అన్న భావం చాలా నచ్చింది నాకు" అంది శ్రీమతి వేణు, అరవిందతో.

"ఇక వదిలెయ్ ఆ పాట గురించి! సిద్ధార్థుడు సిద్ధించినట్టు పాటల్లోనే ఉంటుంది. నిజజీవితాలు వట్టిడొల్ల" అన్నాడు వేణు.

వసుధ గురించి మధు ద్వారా తెలుసుకున్న వారు ఇక ఆపాట గురించి వేణుతో ఎప్పుడూ ప్రస్తావించలేదు. ■